క్లుప్తంగా

శిక్షణ తరగతులు ప్రారంభం



నిజామాబాద్అర్బన్: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఎస్సీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. గిరిరాజ్ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమశాఖ అధికారిణి శశికళ మాట్లాడుతూ.. ఉచితంగా మెటీరియల్ అందజేస్తామని, అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



ధర్పల్లి : ధర్పల్లిలోని ఐకేపీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతు గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ బుజ్జి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు



నిజామాబాద్ రూరల్ : మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. దేవాదాయ సహాయ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈవో శ్రీరాం రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. 89 రోజుల ఆదాయం రూ.1.92 లక్షలు వచ్చినట్లు సుప్రియ తెలిపారు. ఆలయ సిబ్బంది గంగాధర్, హరితరాణి, మాణిక్యశర్మ, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

నాగేశ్వరరావు మృతి తీరని లోటు

నిజామాబాద్అర్బన్ : వామపక్ష నాయకుడు ముప్వా నాగేశ్వరరావు (88) మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. హక్కుల కోసం ఆయన అనేక పోరాటాలు చేశారన్నారు. కోటగల్లిలోని పీడీఎస్‌యూ నిర్మాత జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్ మెమోరియల్ ట్రస్టు సభ్యుడిగా చురుకుగా పనిచేశారన్నారు.

నిజామాబాద్‌నాగారం: పౌర హక్కుల నేత ముప్వా నాగేశ్వర్ రావు మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లోట్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



సిరికొండ : మండల కేంద్రంలో మీ సేవ అసోసియేషన్ క్యాలెండర్లను తహసీల్దార్ రవీందర్‌రావు, ఎస్సై రమేష్, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ వేర్వేరుగా మంగళవారం ఆవిష్కరించారు. గోపి, ఆసిఫ్, రాజేంద్రప్రసాద్, సునీల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

నిజామాబాద్ రూరల్ : మండలంలోని గుండారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఫిజిక్స్ పరీక్ష ఉండగా పరీక్ష కేంద్రంలో 233 మంది విద్యార్థులకు 232 మంది హాజరయ్యారని సూపరింటెండెంట్ రామ్మోహన్‌రావు తెలిపారు.

చెరువులో దూకిన మహిళను కాపాడిన రైతులు

నందిపేట: కుటుంబ సమస్యలతో చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన మహిళను స్థానిక రైతులు కాపాడారు. కామారెడ్డి జిల్లా లింగాయపల్లికి చెందిన విజయకు భర్త, కూతురు ఉంది. కుటుంబ సమస్యలు, భర్త వేధింపులు తాళలేక నాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి బయలుదేరిన విజయ మంగళవారం నందిపేట రఘునాథ చెరువులో దూకింది. అటుగా వెళ్తున్న రైతులు మచ్చర్ల సాగర్, ఉమ్మడ ట్రాక్టర్ ఊషన్న గమనించి ఆమెను కాపాడారు.

ప్రతిభకు పదును!



బాలికల భరత నాట్య ప్రదర్శన (ఫైల్)



కర్రసాము నేర్చుకుంటున్న చిన్నారులు (ఫైల్)

- చిన్నారుల శిక్షణకు బాలభవన్ సిద్ధం
- నేటి నుంచి అడ్మిషన్లు
- ఏప్రిల్ 18 నుంచి జూన్ 10 వరకు
- వేసవి శిక్షణ తరగతులు

నిజామాబాద్ సిటీ : చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలభవన్ సిద్ధమైంది. ప్రతి ఒక్కరిలో ఒక్కో ప్రతిభ దాగి ఉంటుంది. శిక్షణ, సాధన ద్వారా వారిలో ఆ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. చిన్నారులకు ఆసక్తి ఉన్న అంశంలో శిక్షణ ఇచ్చి మెరుగు పర్చడానికి బాలభవన్ సన్నద్ధం అవుతోంది. సంవత్సరం పాటు చదువులతో బిజీగా గడిపిన చిన్నారులకు వేసవిలో ప్రత్యేక కోర్సుల్లో శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల సమయం వృథా పోకుండా వారి వారి అభిరుచిల మేరకు ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులతో పాటు వివిధ కళలతో శిక్షణను అందించేందుకు జిల్లా కేంద్రంలోని బాలభవన్ సిద్ధం అయ్యింది. బాలభవన్‌లో క్రీడలు, భరతనాట్యం, చిత్రలేఖనం, ఎంబ్రాయిడింగ్, డ్యాన్స్, స్కేటింగ్, యోగా, టైలరింగ్, మ్యాజిక్ తదితర అంశాలలో ప్రత్యేక శిక్షకులతో తరగతులు నిర్వహిస్తారు. మొత్తం 31 అంశాలలో ఆయా రంగాలకు చెందిన నిపుణులతో శిక్షణ తరగతులు మొదలు కాబోతున్నాయి.

54 రోజుల పాటు..

బాలభవన్‌లో వేసవి శిక్షణ తరగతులకు బుధవారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఐదేళ్ల నుంచి 16 ఏళ్లలోపు బాలబాలికలు ఈ శిక్షణకు అర్హులు. ఏప్రిల్ 18 నుంచి జూన్ 10 వరకు (54 రోజుల పాటు) వివిధ అంశాలలో శిక్షణ తరగతులు కొనసాగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అన్ని వర్గాలకు చెందిన బాలబాలికలు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బాలబాలికలకు ఫీజ్ రూ.120. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ఇతర వర్గాల వారు రూ.300 చెల్లించి అడ్మిషన్లు పొందాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వారు బొనాఫైడ్ సర్టిఫికెట్లు, ప్రైవేట్ బడిలో చదువుతున్న వారు కులధృవీకరణ పత్రాలను సమర్పించాలి. శిక్షణ తరగతలు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగుతాయి.

శిక్షణ అంశాలు..

డ్రాయింగ్, లలిత సంగీతం, భరతనాట్యం, పెయింటింగ్, జానపద నృత్యం, కర్ణాటక సంగీతం, టైలరింగ్, ఫ్లవర్ వాజ్‌ల తయారీ, గ్లాస్ పెయింటింగ్, ఎంబ్రాయిడరీ, మోతీ వర్క్, ఫ్లవర్ పాట్ పెయింటింగ్, ఫ్లవర్ బొకే తయారీ, మిర్రర్ వర్క్, బెస్ట్ అవుటాఫ్ వేస్ట్, ఐస్‌క్రీమ్ పుల్లలతో అలంకార వస్తువుల తయారీ, ఉలన్ వర్క్, క్రోషియా వర్క్, జర్దోసీ వర్క్, రిబ్బన్ వర్క్, చమ్కీ వర్క్, మెహందీ, శ్లోకాలు కథలు పద్యాలు, మ్యాజిక్, గ్రీటింగ్ కార్డుల తయారీ, స్కేటింగ్, యోగా, కర్రసాము, క్రాస్ స్టిచ్ మ్యాచ్ వర్క్, పర్సులు బ్యాగుల తయారీ.

ముందుగా వచ్చిన వారికే అవకాశం



ప్రత్యేక వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొనేందుకు బుధవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ముందుగా వచ్చి అడ్మిషన్ పొందిన వారికే అవకాశం ఉంటుంది. వేసవి శిక్షణ ద్వారా బాలల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఒక్కో విద్యార్థి నాలుగు నుంచి ఐదు అంశాల్లో శిక్షణ పొందవచ్చు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– ప్రభాకర్ సూపరింటెండెంట్, బాలభవన్

బడా రాంమందిరం భూముల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల, ఈవో వేణు

నిజామాబాద్ సిటీ : నగరంలోని బ్రహ్మపురి(గాజుల్‌పేట్) బడా రాంమందిరం ఆవరణలో గల భూములను దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిశీలకురాలు బి కమల, ఈవో వేణు మంగళవారం పరిశీలించారు. మందిరం ఆవరణలో గల శ్రీ వేంకటేశ్వర విద్యాలయం పేరున 600పై చిలుకు చదరపు గజాలు ఉండగా, దీనిని దేవాదాయ అధికారుల ఆధ్వర్యంలో పంచనామా చేసి అట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ స్థలానికి సంబంధించి రికార్డులను ఈవో వేణుకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రశాంత్, గంగాధర్, ఆంజనేయులు, కిశోర్, సుమన్, పోశెట్టి, సోమయ్య ఉన్నారు.

శ్రీరామ నవమి ఏర్పాట్లపై సమావేశం

ఏప్రిల్ 17న శ్రీరామ నవమి సందర్భంగా నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ సుప్రియ సమక్షంలో, ఆలయ ఈవో వేణు ఆధ్వర్యంలో బడా రాంమందిరంలో సమావేశం జరిగింది. ప్రతి సంవత్సరం బడా రాంమందిరంలో శ్రీ రామ జన్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. వేడుకలు ఇందూరు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాలని తీర్మానం చేశారు. వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సుప్రియ ఆదేశించారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్ రూరల్ : కంఠేశ్వర్ బైపాస్ వద్ద మంగళవారం హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 18న 'ఆదమరిస్తే అంతే సంగతులు' శీర్షికన సాక్షి పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ప్రమాదాలు జరగకుండా లైట్లు ఏర్పాటు చేశారు.



హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తెయూ రిజిస్ట్రార్ యాదగిరి

- తెయూ రిజిస్ట్రార్ యాదగిరి
- ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో క్రీడలు ప్రారంభం

తెయూ(డిచ్‌పల్లి) : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమేనని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం యాదగిరి అన్నారు. 'నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌యూఐ)' 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. పోటీలతో క్రీడాకారుల్లో దాగిన నైపుణ్యం వెలికివస్తుందని, స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడాస్ఫూర్తితో పోటీలు జరిగేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిరె శ్రీశైలం, కాంట్రాక్టు అధ్యాపకులు దత్తహరి, శ్రీనివాస్, విద్యార్థి నాయకులు రాజేందర్, సాగర్ నాయక్, నిరంజన్, శ్రీకాంత్, విజయ్‌కుమార్, అశ్విన్, అనిల్, నవీన్, నంద పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

నిజామాబాద్అర్బన్ : టెట్ పరీక్ష ఫీజు పెంచడంతో నిరుద్యోగులపై పెను భారం పడుతుందని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. గతంలో ఒక పేపర్ రాస్తే రూ.200, రెండు పేపర్లు రాస్తే రూ.300 ఫీజు ఉండేది కానీ ఇప్పుడు ఒక పేపర్‌కి రూ.1000, రెండు పేపర్లకు రూ.2000 ఫీజు పెట్టడం సరికాదన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి, కోచింగ్ తీసుకొని నిరుద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారన్నారు. టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో పాత ఫీజునే తీసుకోవాలని, అభ్యర్థులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని డిమాండ్ చేశారు.

ఐసీఎస్‌ఎస్‌ఆర్ ఫెలోషిప్‌లో ఓబీసీ కోటా అమలు చేయాలి



తెయూ(డిచ్‌పల్లి) : ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్‌ఎస్‌ఆర్) ద్వారా నిర్వహించే ప్రాజెక్టు ఫెలోషిప్‌లో ఓబీసీ కోటాను అమలు చేయాలని భారతీయ ఛత్రపతి పూలే జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు చాదల్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఓబీసీ నెట్ ఫెలోషిప్ సంఖ్యను వేయి నుంచి ఐదు వేలకు పెంచాలని విన్నవించారు. పరిశోధక విద్యార్థులు గణేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు పని కల్పించాలి



మోపాల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో అధిక సంఖ్యలో ఉపాధి కూలీలకు పని కల్పించాలని ఎంపీడీవో లింగం నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని న్యాల్‌కల్‌లోగల పల్లెకుంట చెరువును ఆయన సందర్శించారు. ఉపాధిహామీ పనుల్లో భాగంగా ఈ వారంలో కూలీలకు పని కల్పించాలని, అందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. కూలీల సంఖ్య పెంచేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శి మల్లేష్, సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ

ఖలీల్‌వాడి : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. మంగళవారం నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. రాత్రి పగలు తేడా లేకుండా సేవ చేస్తున్న ఆటో డ్రైవర్లను అభినందించారు. మద్యం తాగి ఆటోలు, ఫోన్ మాట్లాడుతూ ఆటోలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడి పడితే అక్కడ ఆటోలను నిలుపొద్దన్నారు. ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ, టౌన్ సీఐ నరహరి, ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



లీకేజీతో తాగునీరు వృథా

నగరంలోని ఎల్లమ్మగుట్ట చౌరస్తా నుంచి కోర్టుకు వెళ్లే దారిలో ప్రధాన రోడ్డుపై పైప్‌లైన్ లీకేజీ అవుతోంది. దీంతో తాగునీరు వృథాగా పోతోంది. పైపులైన్‌ను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న తెయూ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి

డిచ్‌పల్లి : విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై అవగాహన కల్పించుకోవడానికి జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ కే రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెయూ పరిధిలోని నిశిత కామర్స్ అండ్ సైన్స్ కాలేజీ (నిజామాబాద్) ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్‌లో వేసవి శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి శిబిరాల్లో పాల్గొనడంతో గ్రామీణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అర్హులైన పేదలకు వివరించి వారు ఆయా పథకాలను సద్వినియోగం చేసుకునేలా చైతన్యం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ సి రాజు, ప్రిన్సిపాల్ ఎస్ జయంత్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి రాజన్న, పంచాయతీ కార్యదర్శి వసంత్‌రావు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

డిచ్‌పల్లి : ప్రతి ఏటా రంజాన్ మాసంలో ముస్లిం నిరుపేదలకు తనవంతుగా నిత్యావసర వస్తువులను అందజేస్తున్నట్లు ఇందల్వాయి అటవీ రేంజ్ సెక్షన్ ఆఫీసర్ సుబ్బారావు తెలిపారు. మంగళవారం డిచ్‌పల్లి మండలం కమలాపూర్ ఫారెస్ట్ సెంట్రల్ నర్సరీలో ఉపాధిహామీ పనిచేసే 13 మంది ముస్లిం పేద మహిళలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని సుబ్బారావు నిత్యావసర వస్తువులను అందజేశారు. సెక్షన్ ఆఫీసర్ బాపురావు, బీట్ ఆఫీసర్ సాయిదీప్తి, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది హరీశ్ పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువులు అందజేస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుబ్బారావు

నేడు అవిశ్వాస పరీక్ష

ధర్పల్లి : మండలంలోని రామడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై బుధవారం అధికారులు సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈనెల 4న ఏడుగురు డైరెక్టర్లు డీసీవో శ్రీనివాసరావుకు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	67,900	వెండి (కిలో)	78,200
22 క్యారెట్స్	62,622	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	35	60	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)	
స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) - 1.45, 7.30, 10.30, ప్రేమలు (తెలుగు) - 4.30
స్క్రీన్-2	రజాకార్ (తెలుగు) - 10.25, 4.30 లైన్‌మన్ (తెలుగు) - 1.40, భీమా - 7.40, ప్రేమలు (తెలుగు) - 10.30
స్క్రీన్-3	రజాకార్ (తెలుగు) - 1.40, 7.40, 10.40, భీమా (తెలుగు) - 4.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)	
స్క్రీన్-1	ఓం భీమ్ బుష్ (తెలుగు) - 3.50, 10.15, ప్రేమలు (తెలుగు) - 7.00, సైతాన్ (హిందీ) - 12.50
స్క్రీన్-2	కుంగ్ ఫూ పాండా (ఇంగ్లీష్) - 5.10, 7.30, ప్రేమలు (తెలుగు) - 1.30 సైతాన్ (హిందీ) - 9.50
స్క్రీన్-3	లైన్‌మన్ (తెలుగు) - 7.10, 10.00, యమధీర (తెలుగు) - 1.10, యోధ (హిందీ) - 4.10
స్క్రీన్-4	గామి (తెలుగు) - 3.20 రజాకార్ (తెలుగు) - 12.05, 6.30, 9.45
దేవి	మగధీర - 11.15, ప్రేమలు (తెలుగు)
నటరాజ్	నువ్వు నేను (తెలుగు)
లలితామహల్	ఓం భీమ్ బుష్ (తెలుగు)
విజయ్	రజాకార్ (తెలుగు)